# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 30 జనవరి 2023


## 30న కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

### కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి29 ప్రభాతవార్త



ఈనెల 30న సోమవారం రాయచోటి కలె క్టరేట్‌లో జరిగే ప్రజా పిర్యాదుల స్వీకరణ స్పం దన కార్యక్రమాని ్న తాత్కాలికంగా రద్దు చేసి నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులచే వర్చువల్‌గా జగనన్న చేదోడు పథకం కింద అర్హులకు లబ్ది పంపిణీ కార్యక్రమం జరగనున్న నేపద్యంలో జిల్లా అధికారులు అందరూ ఆయా కార్యక్రమాలలో పాల్గొనాల్సి ఉన్నందున ఈనెల 30న సోమవా రం రాయచోటి కలెక్టరేట్‌లో కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు అందరూ గమనించాలని, అనవసర వ్యయ ప్రయాసలకోర్చి 30న సోమవారం జిల్లా ప్రధాన కేంద్రం రాయచోటికి స్పందనలో పిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## హన్నమ్మ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోండి

### – నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, శాప్ డైరెక్టర్ డానియేల్

కడప వైద్యవిభాగం, జనవరి 29, ప్రభాతవార్త:



కడప గ్రామీణ ప్రాంత ప్రజల కోసం హన్నమ్మ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ హన్నమ్మ ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలని నగర డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, శాప్ డైరెక్టర్ డానియేల్‌లు అన్నారు. నగరంలోని వాల్మీకినగర్‌లో డా.శామ్యూల్ చక్రవర్తి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హన్నమ్మ ఆసుపత్రిని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర పరిధిలోని వాల్మీకి నగర్ వాసులకు వైద్య సేవలు దూరంగా ఉన్నాయన్నారు. కానీ ప్రజల అవసరాలను గుర్తించి వైద్యులు శామ్యూల్ చక్రవర్తి వాల్మీకినగర్, అంగడివీధి, భాకరాపేట, మామిళ్లపల్లె, తెలుగు గంగ కాలనీ, సాయిప్రతాప్ నగర్, రైల్వే కాలనీ వాసులకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో రాజారెడ్డివీధి వైసీపీ యువ నాయకులు మేసా రాజశేఖర్, మెవరిక్స్ లెవన్ క్రికెట్ టీం కెప్టెన్ డేవిడ్ రాజు, సభ్యులు, వినోద్, సివిల్ కాంట్రాక్టర్ సుమిత్ర, బందువులు, స్థానికులు పాల్గొన్నారు.

### రూ. కోట్ల విలువైన

# మున్సిపాలిటి ఆస్తులు అన్యాక్రాంతం



రాజంపేట జనవరి 29, ప్రభాతవార్త

- ఊటుకూరులో భూముల ఆక్రమణ
- భారీగా గ్రావెల్ తరలింపు

కోట్ల రూపాయల విలువైన రాజంపేట మున్సిపల్ ఆస్తులకు దిక్కూ దివానం లేకుండా పోతోంది. పాలకుల ఉదాసీనత అక్రమార్కులకు వరంగా మారుతోంది. మున్సిపాలిటి లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన స్థలాలను కూడ పట్టించుకునే దిక్కులేకుండా పోయింది. ఫలితంగా ఆ స్థలాలు అక్రమార్కుల పాలవుతున్నాయి. ఉదాహరణకు రాజంపేట గ్రామ పంచాయతిగా ఉన్నప్పుడే అప్పటి సర్పంచ్ పోలా వెంకటరెడ్డి ఊటుకూరు సర్వేనంబరు 1365లో 13 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ మేరకు ఈ భూమిని ఆ తర్వాత వచ్చిన పాలకులు పట్టించుకోలేదు. రాజంపేటకు కేవలం 4, 5 కిలోమీటర్ల దూరంలోని ఈ విలువైన ఆస్తినే పట్టించుకోవడంలేదు. ఫలితంగా మున్సిపాలిటికి చెందిన ఈ భూమి ఇప్పటికే కొంతమేర ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది. అంతేగాకుండా ఊటుకూరుకు చెందిన కొందరు పెద్దఎత్తున టిప్పర్లలో రాజంపేట మున్సిపాలిటి భూమి నుంచి భారీగా గ్రావెల్‌ను తవ్వి సొమ్ము చేసుకొన్నట్లు తెలుస్తోంది. అంతేగాకుండా మరికొంత స్థలం ఆక్రమించేందుకు సరిహద్దు యజమానులు పథకం ప్రకారం చదును చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే బలిజపల్లె గంగమ్మగుడికి సమీపంలో కూడ మున్సిపాలిటికి కోట్ల రూపాయల విలువైన భూమి ఉంది. ఇది కూడ కొంతమేర ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది. నారపురెడ్డిపల్లె గొల్లపల్లెలో కూడ కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి ఉంది. అయితే మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ స్థలంపై కొందరు అక్రమార్కులు నకిలీ డాక్యుమెంట్‌లు సృష్టించి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇవే కాకుండా మున్సిపాలిటికి చెందిన ఆస్తులు రాజంపేట పట్టణంలో ఈడిగపాలెం, పాత బస్టాండ్, నూనెవారిపల్లె రోడ్డు, మన్నూరు, మార్కెట్‌వీధి, ఈడిగపాలెం, రసూల్ సాహెబ్ వీధి, సుద్దగుంతలు, ముకుందారగడ్డ, ఆకులవీధి, బలిజపల్లె దళితవాడ, మన్నూరు అరుంధతివాడ, పోలీసు క్వార్టర్స్ వద్ద, మన్నూరు బైపాస్, మన్నూరు కాపువీధిలో స్థలాలు ఉన్నాయి. మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఈ స్థలాలను గుర్తించి సర్వేచేసి కంచ ఏర్పాటు చేయడం లేదా మున్సిపల్ అవసరాలకు వినియోగించడం లేదా లీజుకు ఇచ్చినట్లయితే ఆదాయం కూడ వచ్చే అవకాశం ఉంది. ఇకనైనా ఆదిశగా మున్సిపల్ పాలకవర్గం చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం.



# కొండకు పట్టాలు !



బద్వేలు, జనవరి 29 ప్రభాతవార్త :

- లే అవుట్లు లేకుండా పట్టాలు
- కొండను త్రవ్వుతున్న కబ్జాదారులు
- అధికారులకు బూచి చూపిస్తున్న వైనం
- అదే నమ్మి కొండను త్రవ్వేందుకు అనుమతులు!
- బద్వేలులో కొండలకు, చెరువులకు పట్టాలు



సహజ సిద్ధంగా ఏర్పడిన కొండలు, చెరువులకూ మన అధికారులు పట్టాలు ఇచ్చారంటే ఇంతటి దారుణం మరొకటి ఎక్కడా ఉండదు. కొండను కబ్జాదారులు త్రవ్వుతున్నా అధికారులు ఏమీ చేయలేక విగ్రహంలా మారిపోయారు. గతంలో తహసీల్దార్లు ఏదో ఒక పట్టా ఇచ్చిందని దానిని బూచి చూపించి కొండను తవ్వుతున్నారు. అధికారులు ఎక్కడైనా పట్టాలివ్వాలంటే ఆ ప్రాంతానికి సంబంధించి ఒక లే అవుట్ ఏర్పాటు చేసి ఇంత మంది పేదవారికి ఇక్కడ పట్టాలిస్తున్నాం, వీరికి రోడ్లు, నలుదిశలా హద్దులను కనపరుస్తూ ఒక మ్యాప్‌ను సిద్ధం చేసి పట్టాలు ఇవ్వడం ఆనవాయితీ. అలా కాకుండా గతంలో పనిచేసిన గోపవరం తహసీల్దార్లు చూసీ చూడకుండా ఏదో సర్వే నెంబరు వేసి ఒక వ్యక్తి పేరుతో పట్టా ఇస్తే అది కొండకు ఇచ్చినట్లుగా అధికారులకు బూచి చూపించి ఆ కొండనే త్రవ్వుతూ మాకు పట్టాలున్నాయని అధికారులనే నిలదీసే దుస్థితి ఏర్పడింది. బద్వేలు, గోపవరం మండలాల్లో ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయనే ఆర్డీవో ఉక్కుపాదం మోపాక కొంత కాలం నిశ్శబ్ధంగా ఉన్నా మళ్ళీ కొండలకు, గుట్టలకు, చెరువులకు కబ్జాదారులు గాలం వేస్తున్నారు. నెల్లూరు రోడ్‌లోని భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా ఉన ్న పోలేరమ్మ తిప్ప నుండి వరుసగా జేసీబీ పెట్టి తిప్పనంతా చదును చేయిస్తూ మాకు పట్టాలున్నాయంటూ అధికారులను మభ్యపెడుతూ లక్షల రూపా యలకు విక్రయాలు జరుపుతూ ముందుకెళ్తున్నారు. ఎక్కడి పట్టాలు? ఎక్కడి సర్వే నెంబరు? దేనికి పట్టాఇచ్చారు? అక్కడ ఏ పేదవాడున్నాడని పట్టా ఇచ్చారు? ఇల్లు లేని పేదవాడు ఉన్నాడా? ధనికుడు ఉన్నాడా? అనేది అధికారులు విచారనే చేయకుండా వారికి ఏదో ఒక పట్టా ఉందని మేము కొండనైనా, గుట్టనైనా చదును చేసుకుంటామంటూ అధికారులనే బెదిరించే పరిస్థితి ఏర్పడుతుంది. ఇదెక్కడి న్యాయం, కొండకు ఏ అధికారి అయినా పట్టా ఇస్తారా? గుట్టలకు ఏ అధికారి అయినా పట్టా ఇస్తారా? చెరువులకు ఏ అధికారి అయినా అనుబంధాలు ఇస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రధానంగా కొండలు, చెరువులు, గుట్టలకు స్థానిక అధికారులు పట్టాలు ఇచ్చే అర్హత లేదని కొంత మంది వాదిస్తున్నారు. ఎందుకంటే ఇది జిల్లాస్థాయిలోనో, రాష్ట్ర స్థాయిలోనో అనుమతులు తీసుకొని లే అవుట్లు వేసి కొండకైనా, చెరువుకైనా పట్టా ఇవ్వవలసి ఉంది. కానీ మన స్థానిక అధికారుల నిర్లక్ష్ యం ఈ రోజు కొండలకే గాలం వేసి కొండలనే దర్జాగా త్రవ్వుతూ ఇష్టాను సారంగా కబ్జాలు చేస్తుంటే అధికారులు ఏమీ చేయలేక చూస్తున్నారు తప్ప వారిపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదనే విమర్శలున్నాయి. ఇలాంటి వాటిపై అధికారులు కఠినమైన చర్యలు తీసుకొని పట్టాలు ఇచ్చి ఉంటే కొండను త్రవ్వకుం డా మరెక్కడైనా ఆ పేదవారికి పట్టాలిచ్చే అవకాశం ఉన్నా కూడా ఇష్టానుసారంగా కొండలకు గాలం వేస్తుంటే ఏమీ చేయలేక మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కొండలు, గుట్టలు, చెరువులు కబ్జాలకు గురవుతున్నా చూస్తూ ఉంటే భవిష్యత్తులో బద్వేలులో సహజసిద్ధంగా ఏర్పడిన కొండలు, గుట్టలు, చెరువులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి విచారణ చేసి కబ్జాదారులకు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రతి పేదవాడి గడప ముంగిటకే సంక్షేమ పథకాల వెల్లువ

### గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం లో కుల, మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా, పారదర్శకంగా, అవినీతి రహితంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికి గడప ముంగిటకే సంక్షేమ పథకాల వెల్లువగా అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. ఆదివారం నగరంలోని 42/4 వ డివిజన్ రవీంద్ర నగర్ సచివాలయం-4 పరిధిలో కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్ ల ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని రవీంద్ర నగర్ లోని లైఫ్ ఫార్మసీ మెడికల్ స్టోర్ దగ్గర వీధి నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖామంత్రి అంజాద్ బాషా నిర్వహించారు. 86 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రి కి అభిమానులు,నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.లి రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు.లిలి ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ చల్లా స్వప్న, ఇంచార్జి చల్లా రాజశేఖర్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఇబ్రహీం మియా,డైరెక్టర్ బంగారు నాగయ్య యాదవ్, కార్పొరేటర్లు బాలస్వామిరెడ్డి, రెడ్డి ప్రసాద్, సుబ్బా రెడ్డి, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణలక్షుయ్య, రాం మోహన్ రెడ్డి, అహమ్మద్, స్వీట్ ఖాజా వల్లి, ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ, బిసీ కాలనీల్లో మూసుకుపోయిన దారి

### ఎమ్మెల్యే సూచనలను పట్టించుకోని అధికారులు

కమలాపురం, జనవరి 29, ప్రభాతవార్త:



కమలాపురం మండలం ఎర్రగుడిపాడు గ్రామంలోని ఎస్సీ, బీసీ కాలనీలకు దారి కంప చెట్లతో మూసుకుపోయి ఉన్నాయి. చిన్న చిన్న అవసరాలకైనా గ్రామ నడిబొడ్డుకు వెళ్లి తెచ్చుకోవాల్సి న పరిస్థితి. అయితే అక్కడ నుంచి తమ కాలనీలకు చేరుకోవాలంటే వృద్దులు, చిన్నారులు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకటి పడితే అక్కడ ఉన్న వీధి లైట్లు వెలగవు. అంతే కాకుండా ఇక్కడ వేసిన సిమెంటు రోడ్డు చాలా సంవత్సరాల క్రితం నిర్మించింది. కాలక్రమేనా చాలా అధ్వానంగా తయారైంది. ఈ దారి గుండా ప్రజలు వెళ్లాలంటే ఎప్పుడు ఏమవు తుందోని ఆందోళన వ్యక్తం చేస్తూ తమ నివాసాలను వెతుక్కుంటూ వెల్లాల్సి న పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో పరిస్థితి అయితే మరింత అద్వానంగా ఉంటుంది. ఇంత వరకు ఇక్కడ దారికి అడ్డంగా ఉన్న కంప చెట్ల కూడా తొలగించకపోవడం సిమెంటు రోడ్డు నిర్మించడం కానీ, వీధిలైట్లు కొత్తవి ఏర్పాటు చేయడం కానీ చేయలేదని ఎస్సీ, బీసీ కాలనీల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ, బీసీ కాలనీల ప్రజలు అంటే ఇక్కడ అధికార పార్టీ నాయకు లకు అంత చులకనా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆదేశానుసారం సరైన దారి కల్పించడం, సిమెంటు రోడ్డు నిర్మించడం, వీధిలైట్లు వెలిగేటట్లు చేయాలని కోరుతున్నారు. లేని పక్షంలో గ్రామ ఎస్సీ, బీసీ కాలనీ ప్రజలందరూ కలిసి ధర్నా చేసేందుకైనా వెనకాడమని తెలిపారు.

## క్రీడలతో శారీరక ధృడత్వం పెరుగుతుంది

### -కలెక్టర్ గిరీషా పిఎస్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



రాయచోటి.జనవరి29 ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఒత్తిడి తగ్గి శారీరక ధృడత్వం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. ఆదివారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ వర్సెస్ ఎస్పీ జట్లు మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న కలెక్టర్ టీం 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి173 రన్‌లను సాధించింది. ఇందులో కలెక్టర్ బ్యాటింగ్ చేసి 10 రన్‌లు కొట్టి క్రీడాకారులను ఆకట్టుకున్నారు. ఆ తర్వాత 174 పరుగుల గమ్యంతో ఆటను ప్రారంభించిన ఎస్పీ టీం 4 వికెట్లు కోల్పోయి 160 పరుగులు సాధించి 13 పరుగులు తేడాతో ఓడింది. ఎస్పీ టీమ్‌పై గెలుపొందిన కలెక్టర్ టీంను ఎస్పీ అభినంది ంచారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఎస్పీ ఆద్వర్యంలో కలెక్టర్ వర్సెస్ ఎస్పీ టీం మధ్య క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిత్యం ప్రజా సేవలో ఉండే అధికారులకు, పోలీస్‌లుకు క్రికెట్ పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, క్రికెట్ పోటీలు నిర్వహించడానికి ఎస్పీ ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు.



అప్పుడప్పుడు క్రికెట్ ఆడటం వల్ల శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్‌కమల్, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, కలెక్టరేట్, రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లీ కష్టాలు?!

బద్వేలు అర్బన్, జనవరి 29 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో ప్రాణాంతకరమైన వ్యాధులకు కారణమవుతున్న పందులను పట్టణం నుండి ఊరి బయటికి తరలిస్తామని నాయకులు, అధికారులు ప్రకటనలకే పరిమితమవుతుందని, వీటిని తరలించడంపై ఎందుకు నాయకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రజలు వాపోతున్నారు. పందుల వలన బద్వేలు ప్రధాన రహదారులలో ప్రతిరోజూ ఎక్కడో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని, అయినప్పటికీ పందులను బయటికి తరలిస్తామంటూ పత్రికలలో ప్రకటనలు ఇస్తున్నారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని, ఇప్పటికైనా ప్రాణాంతకమైన వ్యాధులకు కారణమవుతున్న పందులను పట్టణానికి దూరంగా తరలించి పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలందించే విధంగా చొరవ చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. గతంలో పందుల దాడిలో చిన్నారులకు తీవ్ర గాయాలైన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని, ఇటీవల కాలంలో పందుల వలన రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన సంఘటనలు కూడా చోటు చేసుకున్న విషయం అందరికీ విధితమేనని, అయితే మున్సిపల్ సమావేశంలో పందులను దూరంగా తరలిస్తామని చేసిన ప్రకటన కార్యరూపం దాల్చకుండా ప్రకటనకే పరిమితమైందని, వీటిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందని చర్చనీయాంశంగా మారింది.

**పందులతో ఇబ్బందులు తప్పడం లేదు :**



పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్డు గాంధీ బొమ్మ సర్కిల్‌లో పందులు అధికంగా ఉన్నాయని, కనురెప్ప వాల్చితే పందులు ఇంటిలోకి సైతం చొరబడుతున్నాయని, చిన్నారులు పందుల వలన భయభ్రాంతులకు గురికావలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. ఇప్పటికి సంబంధిత అధికారులకు అనేక మార్లు తెలియజేసినప్పటికి పందులను తరలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– బెస్తవేముల శ్రీనివాసులు, పోరుమామిళ్ళ రోడ్డు, బద్వేలు.

**పందులను బయటికి తరలిస్తాం :**



మున్సిపాలిటీలో సంచరిస్తున్న పందులు, కుక్కలను ఇప్పటికి పలు మార్లు పందుల యజమానులతోనే బయటికి తరలించడం జరిగిందని, పట్టణంలో ఉన్న పందులను పూర్తిస్థాయిలో బయటికి తరలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతాం.

– మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి.

# బిందు సేద్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం



రాయచోటి.జనవరి29 ప్రభాతవార్త

- 70 నుంచి 90 శాతం సబ్సీడిపై పరికరాలు
- 9700 హెక్టార్లలో బిందు సేద్యం చేపట్టేలా చర్యలు
- సన్న, చిన్నకారు రైతులకు అధిక ప్రాధాన్యం

వ్యవసాయ విప్లవానికి ప్రభుత్వం తెరతీసింది. అన్నదాతకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోంది. పెట్టుబడి నిధి కింద భరోసా కల్పిస్తోంది. ఆర్‌బికెలలో క్షేత్ర స్థాయిలో సాయం అందిస్తోంది. ఈ క్రమంలోనే సేద్యం సులభతరం చేసేందుకు బిందు పరికరాలను సమకూరుస్తోంది. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించేందుకు సహకరిస్తోంది. డ్రిప్ పరికరాలను సైతం రాయితీపై పంపిణీ చేసో్తంది. ముఖ్యంగా సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం వరకు సబ్సిడి ఇస్తూ ప్రోత్సాహిస్తోంది. వినూత్న విధానాల్లో సాగు చేపట్టేలా రైతులకు ఆధునిక ప్రాధాన్యమిస్తోంది. డ్రిప్ పరికరాలను 70 నుంచి 90 శాతం రాయితీతో రైతులకు అందజేస్తోంది. ఈ క్రమంలో అన్నమయ్య జిల్లాలో సుమారు 9700 హెక్టార్లులో బిందు సేద్యం చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టారు. మొత్తం 100 కోట్లు రూపాయలు రాయితీపై పరికరాలు అందజేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు 6433 మంది రైతులకు 6904 హెక్టార్లులో 47 కోట్ల రూపాయల రాయితీతో మైక్రో ఇరిగేషన్ పరికరాలు అందజేశాం. మార్చినాటికి అన్నమయ్య జిల్లాలో లక్ష్యం అధిగమించే దిశగా అడుగులు వేస్తున్నారు.

**అనువైన పంటలు ప్రయోజనాలు :**

మామిడి, బత్తాయి, నిమ్మ, సపోట, అరటి, కూరగాయలు, మిరప, చెరుకు, స్పింక్లర్లు ద్వారా వేరుశనగ, మినుము సాగు చేయవచ్చు, బిందు స్పింకర్లు సేద్యంతో నీటిని పొదుపు చేయవచ్చు, విద్యుత్ ఆదా చేయవచ్చు, పురుగులు, తెగుళ్ల ఉధృతి తగ్గుతుంది. కలుపు బెడద ఉండదు. మొక్క పెరుగుదల ఆశాజనకంగా ఉంటుంది. పంట దిగుబడి పెరుగుతుంది.

**బిందు సేద్యం పరికరాలకు రాయితీలు ఇలా**

ఐదు ఎకరాలలోపు భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు 90శాతం రాయితీలో డ్రిప్ పరికరాలు పొందవచ్చు. ఒక్కో రైతులకు గరిష్టంగా 2.18 లక్షల వరకు రాయితీ వస్తుంది. 5 నుంచి 10 ఎకరాల భూమి గల రైతులు 70 శాతం రాయితీతో బిందు పరికరాలు తీసుకొవచ్చు. ఒక్కో రైతు గరిష్టంగా 3.46 లక్షల వరకు రాయితీ పొందవచ్చు.

(మిగతా IIవ పేజీలో)

**రక్తదాతకు సినీ హీరో రాజశేఖర్ జీవిత చేతుల మీదుగా సన్మానం** IVలో

**ఆల్ ఇండియా కళారంగంలో జిల్లా అధికారులకు సన్మానం** IVలో

## హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి : ఎస్పి

కడప క్రైం, జనవరి 29, ప్రభాతవార్త:



హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణా లను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టా మని ఎస్పీ తెలిపారు. ఆదివారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పని సరిగా ధరించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేష న్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అంద రూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ఫిబ్రవరి 11న లోక్ అదాలత్

మైదుకూరు జనవరి 29, ప్రభాతవార్త

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని జూనియర్ సివిల్ కోర్టు వద్ద ఫిబ్రవరి 11వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఖాజా మైనుద్దీన్ తెలిపారు. కావున మైదుకూరు జూనియర్ సివిల్ కోర్టు పరిధిలోని అన్ని రకాల కేసులు కలవారు. కక్షిదారులు తమ కేసులపై రాజీ మార్గం వైపు వెళ్లాలనుకునేవారు లోక్ అదాలత్ లో రాజీ కుదుర్చుకోవచ్చునని జడ్జి ఖాజా మైనుద్దీన్ ఆదివారము ఒక ప్రకటనలో తెలిపారు.

## గృహసారథులే మూల స్తంభాలు : ఎమ్మెల్యే

కమలాపురం, జనవరి 29, ప్రభాతవార్త:



నియోజకవర్గంలోని కమలాపురం పట్టణానికి సంబంధించి 1 నుంచి 4 సచివాలయాలకు చెందిన వాలంటీర్లు, గృహ సారథులతో ఆదిరం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి వైసీపీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలన్నింటినీ అర్హుల ప్రతి ఒక్క ఇంటికి చేరాలన్నారు. కులం, మతం, ప్రాం తం, పార్టీలకతీతంగా అర్హులకు న్యాయం జరగాలని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై అవగా హన కల్పించాలని చెప్పాలంటే ప్రతి ఇంటికి పెద్దకొడుకుగా ఉంటూ వారి ప్రతి సమస్యను ముందుండి తీర్చాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండలస్థాయి నాయకులు, నాయకురాళ్లు, వాలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## ఒరిస్సా డిప్యూటీ సీఎంను కలిసిన వైసీపీ నేతలు

కడప ఏడురోడ్లు, జనవరి 29, ప్రభాతవార్త:



ఒరిస్సా డిప్యూటీ సీఎం హోం మిని స్టర్, స్పోర్ట్స్ మినిస్టర్ తుషార్ కాంత్ బేహరాను హాకీ ఇండియా ప్రెసిడెంట్ దిలీప్టిర్కిని భువనేశ్వర్‌లో ధ్యాన చంద్ హాకీ డైరెక్టర్ సుభాన్‌బాషా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. హాకీ గ్రౌండ్ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుకు ఎంపిక కావడం భారతదేశానికి, ప్రతి హాకీ క్రీడాకారు డికి గర్వ కారణమన్నారు. అందుకు ఒరిస్సా సీఎంకు హాకీ ఇండియాకు శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు కార్పొరేటర్లు గౌస్‌బాషా, అలీ అక్బర్, షంషీర్ పాల్గొన్నారు.

## బిందు సేద్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)


**తుంపర్ల సేద్యం పై రాయితీ ఇలా**

ఐదు ఎకరాల్లోపు సన్న, చిన్న రైతులు స్ప్రింక్లర్ల పరికరాలను 55 శాతం రాయితీపై పొందవచ్చు. ఐదు నుంచి పదెకరాలు రైతులు 45 శాతం రాయితీపై పరికరాలు తీసుకోవచ్చు. రాయితీపై డ్రిప్, స్ప్రింక్లర్లు తీసుకున్న రైతులు 7 సంవత్స రాలు తర్వాత రెండో పర్యాయం సబ్సీడిపై పరికరాలు పొందే వెసులుబాటు కల్పించారు.

**దరఖాస్తు చేసుకునే విధానం**

డ్రిప్ స్ప్రింక్లర్ల పరికరాలను రాయితీపై పొందేందుకు ఆధార్ కార్డు, తహశీల్దార్ ధ్రువీకరించిన భూమి యాజమాన్య పత్రం లేదా 1బి రికార్డుతో రైతు భరోసా కేంద్రంలో బయో మెట్రిక్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవాలి. వెబ్ ల్యాండ్ పోర్టల్లో చేర్చిన పొలం విస్తీర్ణం ఆధారంగా సబ్సీడి అర్హత నిర్ణయిస్తారు. జిల్లాకు చెందిన రైతులు కట్టవలసిన నాన్ సబ్సీడి మొత్తాన్ని ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా, మైక్రో ఇరిగేషన్ అధికారి, అన్నమయ్య జిల్లా పేరు మీద అకౌంట్ నంబర్ 9220100232805750, యాక్సిస్ బ్యాంక్ కు నేరుగా లేదా గూగుల్‌పే, ఫోన్‌పే ద్వారా చెల్లించవచ్చు.

**ఎరువుల సైతం డ్రిప్ ద్వారానే :**



2022-23 సంవత్సరంలో రైతు భరోసా కేంద్రం ద్వారా 3 ఎకరాల మామిడి తోటకు డ్రిప్‌కు దరఖాస్తు చేసుకున్నాను. 90 శాతంతో నా వాటాగా నేనే 22385 రూపాయలు చెల్లించాను. అయితే నాకు 63942 రూపాయలు విలువ గల పరికరాలు మంజూరు చేశారు. కూలీలు, ఎరువుల మీద అయ్యే ఖర్చులు తగ్గాయి.

- ఎన్.శ్రీనివాసులు రెడ్డి (రైతు), కెవి.పల్లి గ్రామం, కె.వి.పల్లి మండలం, అన్నమయ్య జిల్లా

**లాభసాటి వ్యవసాయం చేసుకుంటున్నాం**



మా ఊరులో మూడు ఎకరాల పొలంలో అన్ని రకాల కూరగాయలు పంటలు, పూల తోటలు సాగు చేసుకుంటూ ఉండేవాడిని. వ్యవసాయం చేయడం చాలా కష్టంగా ఉండేది. నాకు 90 శాతం రాయితీతో 29798 రూపాయలు చెల్లించగా ప్రభుత్వం 118186 రూపాయలు ఖర్చు భరించి డ్రిప్ పరికరాలు అందజేసి పొలంలో అమర్చారు. ఈ ప్రభుత్వం రాయితీపై డ్రిప్ పరికరాలు అందజేయడం వలన లాభసాటి వ్యవసాయం చేసుకుటున్నాం.

- టి.వెంకటరమణారెడ్డి (రైతు) కెవిపల్లి గ్రామం, సొరకాయలపేట, అన్నమయ్య జిల్లా

## ముగిసిన బాబా గురుస్వామి ఉత్సవాలు

పోరుమామిళ్ళ రూరల్, జనవరి 29ప్రభాతవార్త:




బాబా గురుస్వామి 89వ ఆరాధనా మహోత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి శిష్యుడు ముడమాల సిద్దయ్య పుత్రి సంతతి యందు 5వ మనుమలగు బాబా గురుస్వామి ఆరాధన ప్రతి ఏడాది రధసప్తమి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. కాశినాయన, పోరుమామిళ్ళ, కలసపాడు మండలాలతో పాటు జిల్లా నలు మూలల నుండి భారీగా భక్తులు తరలివచ్చి బాబా గురుస్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. హైదరాబాద్ కు చెందిన సుభాన్, రుక్సాన దంపతులు భక్తులకు భోజన వసతి కల్పించారు. నరసాపురం గ్రామానికి చెందిన శ్రీ పట్టాభి రామస్వామి కోలాటబృంధం వారు ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. నిర్వాహకులైన సిద్దయ్య, బాల సిద్దయ్య భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పెద్ద వీరయ్య, నడిపి వీరయ్య, చిన్న వీరయ్య, వీరాస్వామి, పోతులూరయ్య గ్రామపెద్దలు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఆలయానికి గోడ గడియారం వితరణ

రాయచోటి రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లాలోని రాయచోటి పట్టణంలో ప్రసిద్దిగాంచిన శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయానికి హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఆదివారం గోడ గడియారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో వ్యవస్థాపకులు వెంకటరమణ, గౌరవ సలహాదారులు శశిధర్‌లకు స్వామి వారిని దర్శనం చేయించారు. అనంతరం ఆలయ ఛైర్మన్ విజయమ్మ, ఈవో రమణారెడ్డి వారిని సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు తోట శ్రీని వాసులు, సంతోష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎన్‌జిఓ హోమ్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్ జనవరి 29, ప్రభాతవార్త



ఏపి ఎన్జీఓ హెూమ్ లో ఎన్జీవో ప్రెసి డెంట్ కెజె రఘురామిరెడ్డి అధ్వర్యంలో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల కొరకు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్యుడు డాక్టర్ రామమునిరెడ్డి 52 మందికి పరీక్షలు చేయగా 10 మందికి కేటరాక్ట్ ఆపరేషన్స్ అవసరం అని, మిగిలిన వారికి అన్ని పరీక్షలు చేసి 24 మందికి కళ్ళ అద్దాలు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేసుకొన్న వారందరికీ ఎన్జీఓ ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## గూగుల్ కన్నా గురువే మిన్న

కడప ఎడ్యుకేషన్, జనవరి 29, ప్రభాతవార్త:




గూగుల్ కన్నా గురువే మిన్న అని ఏపీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్య క్షులు వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప పట్టణంలోని విశ్వ హిందూ పరిషత్ సమావేశ మందిరంలో వారి అధ్యక్షతన జరిగిన కర్తవ్య బోధ దివస్ కార్యక్రమంలో మాట్లాడుతూ గురువుల ప్రత్యక్ష బోధనతో మాత్ర మే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుం దని, ఎన్ని సాంకేతిక విధా నాలు వచ్చినప్పటికీ ఉపాధ్యాయుడు లేకుండా బోధన జరపడం ద్వారా విద్యా ర్థులలో సర్వతోముఖాభివృద్ధి జరగదన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నాడు-నేడు పని భారం తగ్గించి ఆ పనిని ఇతరులకు కేటాయించాలని అనవసరమైన యాప్‌ల భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో గౌరవ సలహా దారులు రాధాకృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యా సంస్థల్లో స్పోర్ట్స్ మీట్

కడప ఎడ్యుకేషన్, జనవరి 29, ప్రభాతవార్త:



భాష్యం విద్యా సంస్థలలో స్పోర్ట్స్ మీట్‌లో ఆదివారం సంప్ర దాయ నృత్య ప్రదర్శనతో కార్యక్రమాలు ప్రారంభిం చా రు. ఇందులో కడప జోన్ జోనల్ ఇన్ ఛార్జి రామకృష్ణ పాల్గొని క్రీడల గురించి మాట్లాడుతూ క్రీడలు పిల్లలకు ఆనం దాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయన్నారు. ఇందుకు తల్లిదండ్రులు ప్రోత్స హించాలని తెలిపారు. డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కార్పొరేటర్ గంగరాజు యాదవ్ డీఎస్ఏ చీఫ్ కోచ్ అమృతరాజ్ పాల్గొని పిల్లలకు క్రీడలు అవసరమని తెలిపారు. మానసిక ఆనందాన్ని, ఆరోగ్యాన్ని కలగజేస్తాయని వివరించారు. మైదానంలో కబడ్డీ, ఖోఖో, క్రికెట్, చెస్, క్యారమ్స్, 100 మీటర్ల రన్నింగ్, 400 మీటర్ల రిలే, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలింగ్ త్రో, టెన్నీ కాయిట్, డాస్ట్ బాల్ ఆటలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

## సిపిఎస్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

రాజంపేట అర్బన్, జనవరి 29 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యా యులకు నష్టం చేకూర్చేందుకు అమల్లోకి తెచ్చిన సిపిఎస్‌ను రద్దు చేసేంతవరకు యుటిఎఫ్ ఉద్యోగం ఆగదని, జిల్లా ప్రదా న కార్యదర్శి ఎస్.జాబీర్ పేర్కొన్నారు. ఆదివారం రాజంపేటలో జరిగిన సమా వేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చంద్రశేఖర్‌తో పాటు ఎస్ఎఫ్ఐ నేతలు కూడ పాల్గొని యుటిఎఫ్ ఆందోళనకు మద్ధతు ప్రకటించాయి. ఈ సంద ర్భంగా జాబీర్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేస్తామని ఎటువంటి హామీ ఇవ్వని రాజస్థాన్, పంజాబ్, చత్తీస్‌ఘడ్, అస్సాం, తమిళనాడు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమవుతుంటే ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం దుర్మా ర్గంగా వ్యవహరిస్తుందన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం జరి గే పోరాటాలకు సిఐటియు అండగా ఉంటుందని తమ సంఘీభావాన్ని తెలియ జేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కన్వీనర్ రమణమూర్తి, జిల్లా కార్య దర్శి వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెంగల్‌రాజు, రాజంపేట మండ ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణయ్య, నాగేంద్ర, పెనగలూరు మండల ప్రధా న కార్యదర్శి నరసింహారావు, కోశాధికారి వినోద్‌కుమార్, పుల్లంపేట మండల అధ్యక్షుడు సాయిశివరావు, నందలూరు మండల ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, కోశాధికారి సుధాకర్, సిఐటియు జిల్లా నాయకులు రవికుమార్, ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి నరసింహా, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాలకు చెందిన యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘర్షణలు వీడి ప్రశాంతంగా జీవించండి

దువ్వూరు, జనవరి 29, ప్రభాతవార్త:



గ్రామాల్లో ప్రజలు ఎటువంటి ఘర్షణ లకు పాల్పడకుండా ప్రశాంతంగా జీవిం చాలని ఎస్సై రాఘవేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాచన పల్లెలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నాకాబంధీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని ఇళ్లను, వామి దొడ్లను ప్రదేశాలలో తనిఖీ చేశారు. ఎటువంటి ఆయుధాలు దొరకలేదు. అనంతరం ఇరువర్గాల వారిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఘర్షలకు పాల్పడితే మీరే నష్టపోతారని ప్రశాంతంగా జీవిస్తే అభివృద్ధి లోకి వస్తారని తమ పిల్లలను మంచిగా చదివించి ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్రకు బయలుదేరిన నగరవాసులు

కడప ఏడురోడ్లు, జనవరి 29, ప్రభాతవార్త:



కడప నగరంలోని ట్రంక్‌రోడ్డులో ఉన్న అక్బర్ హజ్ ఉమ్రా టూర్స్ అండ్ ట్రావెల్స్ లో పవిత్రమైన ఉమ్రా యాత్ర చేయడానికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బయలుదేరారు. ఈ సందర్భంగా టూర్స్ నిర్వాహకులు ముఫ్తీ సయ్యద్ సలీం బుఖారి మాట్లాడుతూ పవిత్రమైన ఉమ్రా యాత్ర చేయడం ఎంతో అదృష్టమని ఉమ్రా యాత్రలో ప్రపంచ శాంతి కొరకు ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖులు ఉమ్రా యాత్రికులు పాల్గొన్నారు.

## జేఎల్ఎం గ్రేడ్-2లను ఒకే పరిపాలన శాఖ కింద ఉండేలా ఉత్తర్వులు జారీ చేయాలి


కడప ఏడురోడ్లు, జనవరి 29, ప్రభాతవార్త:




జేఎల్ఎం గ్రేడ్-2లను ఒకే పరిపా లనా శాఖ కింద ఉండేలా ఉత్తర్వులు జారీ చేయాలని ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోఛైర్మన్ జమాల్‌రెడ్డి, ఏపీ గ్రామ వార్డు, సచివాలయ ఎనర్జీ ఎంప్లా యిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికా ర్జునరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వైఎస్ఆర్ ఆడిటోరియంలో ఆదివారం జిల్లా స్థాయి సదస్సు జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొని వారఉ మాట్లాడారు. జేఎల్ఎం గ్రేడ్-2లకు బేసిక్ కేటాయించి దాని ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు తాము జీతం చెల్లిస్తున్నామని మేము చెప్పినట్లు, ఏ సమయానికి చెబితే ఆ సమ యంలో పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. విద్యుత్తు, గ్రామ, వార్డు అధికా రుల మధ్య జేఎల్ఎం గ్రేడ్-2 నలిగి పోతున్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి మంజు నాథ్ మాట్లాడుతూ 010 జీవో ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. రాష్ట్ర నాయ కులు సుధీర్ బాబు, శ్రీకాంత్‌రెడ్డి, శివప్రకాష్‌రెడ్డి, జిల్లా నాయకులు కృపాకర్, మునెయ్య, రమణరాజు, రెడ్డి రాజు, అధిక సంఖ్యలో జేఎల్ఎంలు పాల్గొన్నారు.

## ఉద్యోగులను వేధించడం తగదు

రాయచోటి రూరల్, జనవరి 29, ప్రభాతవార్త:




ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీజీఈఏ) అన్నమయ్య జిల్లా ఏపీజీఈఏ జిల్లా కార్యాలయంలో ఆదివారం శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జరిగిన ఏపీజీఈఏ సంఘం నిర్వహించిన జిల్లా లోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల సమన్వ సమావేశం జరిగింది. ఇందులో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యా యులు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇంత వరకు ప్రభుత్వం నుంచి రావాల్సిన డీఏ బకాయిలు, ఆర్జిత సెలవు 2 సంవత్సరాల బకాయిలు, మాఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాల నుంచి మాకే తెలియకుండా విత్ డ్రా చేసిన డబ్బులు నేటికి సంవత్సరమైనా ప్రభుత్వం జమ చేయలేదని, జీపీఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్స్ నెలల తరబడి చెల్లించకపోవడం నెలనెలా వచ్చే జీతాలు 20వ తేదీ వరకు ఉద్యోగుల ఖాతాలో జమ కాకపోవడం, పీఆర్సీ అరియర్స్ నేటికీ చెల్లించక పోవడం కారణంగా ఈసీఎస్, చెక్ బౌన్స్ అవడం, సిబిల్ రిపోర్టు పడిపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్నారని ప్రభుత్వ ఉద్యోగులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తోందని జిల్లా అధ్యక్షులు ఎర్రపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోశాధి కారి ఎం.సుధాకర్‌రాజు ఆవేదన వ్యక్తం చేశారు. పదవీ విరమణ పొంది ఏడాది కాలమైనా నేటికీ రావాల్సిన బెనిఫిట్స్ చెల్లించలేదని రిటైర్డ్ ఉద్యో గుల సంఘం అధ్యక్షులు పి.రాజా ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులైన జి.వెంకటే శ్వర్లు, ఎం.రెడ్డి నాయక్ రాబోయే రోజుల్లో పోరాటమే తప్ప వేరే మార్గం లేదని చెప్పారు. సమావేశంలో తాలూకా అధ్యక్షులు సాయికుమార్, కార్యదర్శి సుజిత్ దాల్ 19వ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు జనవరి 29 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్త పల్లి పంచాయతీ పరిధిలోని ఐదవ వార్డు కొత్త పల్లి గ్రామంలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడున్నర ఏళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన మేలును ఇంటింటికి వెళ్లి వారు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకు న్నారు. ఇంతకు ముదుపు ఎప్పుడు ఏ ప్రభుత్వం చేయని విధంగా అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు లబ్ది చేకూరిందని తెలిపారు గత టిడిపి ప్రభుత్వ పాలనలో అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలో ఆలోచనతో పరిపాలన చేయగా జగన్ ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ది చేకూర్చుతోందని ఎమ్మెల్యే రాచమల్లు పేర్కొన్నారు ఇలాంటి ముఖ్యమంత్రిని తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కార్య క్రమంలో వార్డు సభ్యులు సోనీ వైసీపీ నాయకులు కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, వరికూటి ఓబుల రెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, సొరి సుభాష్ రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, బండారు సూర్యనారాయణ స్థానిక నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సమాజానికి మేలు చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జనవరి 29, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ముస్లిం సమాజానికి మేలు చేయడమే తన ప్రధాన లక్ష్యమని అందులో భాగంగా మరింత మెరుగైన సేవలందించేందుకు రాజకీయాలకు అతీతంగా ముస్లిం నాయ కులు కలిసి వస్తే తాను ముందుండి ముస్లిం సమాజానికి సేవలు అందిస్తానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖాతున్ బి మహబూబ్ మియా మెమరబుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రభుత్వ ఖాజీ సయ్యద్ హాజీ అబీబుల్లా తలపెట్టిన ఈద్గా నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన ముస్లింలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో దాతృత్వంతో 64 సెంట్ల భూమిని ఈద్గా నిర్మాణానికి ఇచ్చి 15 లక్షలు నగదుతో నిర్మాణం చేపడుతున్న హబీబుల్లాకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాజకీయాల కతీతంగా ముస్లిం నాయకులు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తనను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంఘం అధ్య క్షులు ఖాజా మొహిద్దిన్ కార్యదర్శి ఫరీద్ భాషా, కౌన్సిలర్లు ఇర్ఫాన్ భాష కమాల్ భాష, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, జిలాని, టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్, గీతం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత నాగూర్, వైసిపి జిల్లా అధి కార ప్రతినిధి పగిడాల దస్తగిరి ముస్లిం మత పెద్దలు ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల విడిది ఉడుపి



భారత పురాణాలు మనకు ముక్తిని ప్రసాదించే ఏడు దివ్య క్షేత్రాల గురించి తెలియజేశాయి. దర్శన స్మరణ పఠన శ్రవణ మాత్రాననే మానవ్వల సర్వ పాపాలు తొలగిపోయి వారిని భగవంతుని సన్నిధికి చేర్చే అవి అయోధ్య, మధుర మాయ హరిద్వార్, కాశి కంచి అవంతిక ఉజ్జయిని, ద్వారక వాటితో సరి సమానమైన స్థలాలు కర్ణాటక రాష్ట్రంలోని ఉడుపి పరిసర ప్రాంతాలలో ఉన్నాయి.

ప్రసిద్ధి చెందిన శ్రీకృష్ణ క్షేత్రాలలో ఒకటిగా పేరొందిన ఉడుపి ఆ పేరు రావడానికి సంబంధించి రెండు రకాల కథనాలు వ్యాప్తిలో ఉన్నాయి. ఉడుపి అంటే నక్షత్రాల దేవ్వడు అని అర్ధం. నక్షత్రాల దేవ్వడు వెన్నెల రేడు చంద్రుడు కదా! దక్ష శాపం నుండి సదాశివ్వని కృప వలన విముక్తుడైన నెలరాజు శాశ్వతంగా ఆయన శిరమందు నిలిచిపోయే భాగ్యాన్ని పొందిన క్షేత్రం అయినందున ఈ పేరు వచ్చినట్లుగా ఒక కథనం. దీనికి నిదర్శనంగా ఇక్కడ ఉన్న శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి వారి ఆలయం. రెండవ కథనం ప్రకారం ఉడుపి అన్న పదం 'ఒడిపు' అన్న తుళు పదం నుండి వచ్చినది. దానికి అర్థం పవిత్ర గ్రామం. జగన్నాటక సూత్రధారి శ్రీకృష్ణుడు కొలువైన ప్రదేశం. ఉడుపి ద్వైత సిద్ధాంత సృష్టి కర్త అయిన శ్రీశ్రీశ్రీ మధ్వాచార్యుల జన్మస్థలం. పదమూడవ శతాబ్దంలో ఇక్కడ శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్టించి మఠాన్ని స్థాపించారు. అందుకు సంబంధించి ఆసక్తికర సంఘటన ఒకటి ప్రచారంలో ఉంది. మధ్వాచార్యులు సముద్ర తీరంలో నడుస్తుండగా దూరంగా అల్లకల్లోలంగా ఉన్న సాగరంలో ఒక నావ చిక్కుకొని పోయి అందులోని వారు ఆర్తనాదాలు చేస్తుండటం చూసారు. ఆయన వారికి మార్గదర్శకత్వం చేసి క్షేమంగా ఒడ్డుకు చేర్చారు. దానికి ఆ నావికులు కృతజ'తగా ఆయనకి వారి వద్ద ఉన్న కృష్ణ బలరామ విగ్రహాలను బహూకరించారు. బలరామమూర్తిని దగ్గరలోని మాల్పే (వడపాండేశ్వర ఆలయం) అన్న చోట ప్రతిష్టించారు. సాగర తీరంలో నేటికి సందర్శించుకొనవచ్చు. కృష్ణ విగ్రహాన్ని ఉడుపిలో ప్రతిష్టించారు. ఈ విగ్రహాన్ని దేవశిల్పి విశ్వకర్మ రుక్మిణి దేవి నిత్య పూజ కొరకు ద్వాపరయుగంలో ప్రత్యేకంగా తయారుచేసినట్లుగా తెలుస్తోంది. ఉడుపిలోను చుట్టుపక్కల ఎన్నో దర్శనీయ స్థలాలు ఉన్నాయి.

**ఇలా వెళ్లవచ్చు:**

హైదరాబాద్ నుండి ఉడు పికి కారులో వెళితే 734.19 కిలోమీటర్లు ఉంటుంది.

హైదరాబాద్ నుండి ఉడు పికి డైరెక్టుగా బస్సులు నడిపే టూరిజం సంస్థలు మూడు ఉన్నాయి.

ఫైట్‌లో అయితే హైదరా బాద్ నుండి మంగళూరు వెళ్లి అక్కడి నుండి ఉడుపికి ప్రైవేట్ ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. ఫ్లైట్ టికెట్ ఒక్కరికి రూ.3200. ట్రైన్‌లో హైదరాబాద్ నుండి ఉడుపికి ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకోవచ్చు.

- ఇలపావ్లలూరి వెంకటేశ్వర్లు

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

మదనపల్లె, జనవరి 29 ప్రభాతవార్త:

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఉదయం 11గంటల కు జరగనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాసమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా అజెండాలో పేర్కొన్న అంశాలపై చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరు కావాలని కోరారు.

## ప్రతినెల జిల్లాలో రెండు జాబ్‌మేళాలు

ఐదువేల మందికి ఉద్యోగ అవకాశాలే లక్ష్యం

రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు ఛైర్మెన్ అజయ్‌రెడ్డి, ఎమ్మెల్యే

మదనపల్లె, జనవరి 29 ప్రభాతవార్త :




ప్రతినెల ప్రతిజిల్లాలో రెండు జాబ్‌మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర స్కిల్ డెవలెప్‌మెంటు కార్పోరేషన్ ఛైర్మెన్ అజయ్‌రెడ్డి, ఎమ్మెల్యేనవాజ్‌బాషాలు తెలిపారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మెగా జాబ్‌మేళా ఏర్పాట్లకు సంబంధించి నియోజకవర్గ ప్రతినిధులు, అధికారులు సచివాలయ సిబ్బందితో వీరు సమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ ఈనెల 10న పట్టణంలోని బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, ఎంపి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించి అర్హత కలిగిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయాలని కోరారు. అధికారులు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్ళి నిరుద్యోగ యువరాలను సేకరించాలన్నారు. ఏపిస్కిల్ బోర్డు ఛైర్మెన్ అజయ్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపి, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా జాబ్‌మేళాపై ఇంటింటికి వెళ్ళి విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. 175నియోజకవర్గ వర్గాల్లో 175స్కిల్ హాబ్‌లను ఏర్పాటు చేసే విధంగా తొలవిడతలో 67స్కిల్ హాబ్‌లను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 50వేల మంది విద్యార్థులకు నైపుణ్యంపై శిక్షణ ఇచ్చామన్నారు. దేశంలోనే ఇదివరకు ఎవరూ చేయని విధంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో జాబ్ క్యాలెండర్‌ను డిక్లెర్‌చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, స్కిల్‌బోర్డు ఛైర్‌పర్మెన్‌లు అధికారులతో కలసి జాబ్‌మేళాపై పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజసంపద ఛైర్‌పర్సన్ షమీంఅస్లాం, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, జడ్పిటిసి ఉదయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం, ఏకాగ్రత పెరుగుతుంది

డాక్టర్ రాటకొండ గురుప్రసాద్

మదనపల్లెక్రైం, జనవరి 29 ప్రభాతవార్త :



క్రీడలతో మానసిక ఉల్లాసం ఏకాగ్రత కలుగుతుందని జ్ఞానాంభిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్ తెలిపారు. ఆదివారం కరాటే యూత్‌క్లబ్ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గురుప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడాపోటీల్లో పాల్గొనడం విద్యార్థుల్లో చురుకుదనం పెరగడంతోపాటు నపుణ్యత సాధించే లక్షణాలు కలుగుతాయని తెలిపారు. క్రీడల్లో చురుకుగా పాల్గొనే వారే చదువులో కూడా ముందు ఉంటారని తెలిపారు. ఏఆర్ సురేష్ మాట్లాడుతూ యువకులలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి నెహ్రూ యువ కేంద్రం మదనపల్లె యూత్‌ఆధ్వర్యంలో తరచూ క్రీడా పోటీలలు నిర్వహించడం జరుగుతుందన్నారు. టోర్నమెంటులో 12జట్లు పాల్గొనగా జ్ఞానాంభిక కళాశాల మహిళా జట్టు విజేతగా, బిటికళాశాల పురుషుల జట్టు రన్నర్‌గా నిలిచాయి. గెలుపొందిన వారికి బిటి కళాశాల ప్రిన్సిపాల్ శివారెడ్డి, శాప్ అన్నమయ్యజిల్లా అధ్యక్షులు షఫి, బిసివేల్ఫేర్ అధికారి వెంకటేష్ ఎస్‌జిఎఫ్ పీడి వసంతమ్మ, యూత్ కరాటే క్లబ్ కార్యదర్శి మణిసాయి, మాస్టర్ మహేశ్వర్, పీడి శరత్‌నాయక్, సురేష్ పాల్గొన్నారు.

## మునేశ్వరాలయంలో శ్రీరామనేని జయరామ్‌నాయుడు

రామసముద్రం, జనవరి 29 ప్రభాతవార్త:



మదనపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు శ్రీరామేని జయరామ్‌నాయుడు రామసముద్రం మండలంలోని కమ్మవారిపల్లె పంచాయితీ ఎర్రబోయనపల్లెలో నూతనంగా నిర్మించిన మునీశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఆయనకు స్థానిక అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జయరామ్‌నాయుడు మాట్లాడుతూ నారాలోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని, 2024లో జరిగే ఎన్నికల్లో టిడిపి గెలిచి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చూడాలని దేవున్ని కోరుకొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, చలపతినాయుడు, మునెప్ప, మజ్జగ అన్న, విశ్వనాథ్ శ్రీనివాసులు,వెంకటరమణ, సుధాకర్ పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు కురబలకోట నాయకులు సంఘీభావం

కురబలకోట, జనవరి 29 ప్రభాతవార్త :



టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు నియోజకవర్గంలోని మండల నాయకులు మాజీ కన్వీనర్ జంగారాఘవరెడ్డి, మాజీ గడ్డం నరసింహులు ఆదివారం పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాదయాత్ర టిడిపి విజయానికి నాంధి అని అన్నారు. సైకోపాలనకు రోజులు దగ్గర పడ్డాయని తెలిపారు. నియోజకవర్గానికి ప్రజాబలం ఉన్న నాయకున్ని ఇన్‌చార్జ్‌గా నియమిస్తే రానున్న ఎన్నికల్లో టిడిపికి గెలుపించుకునే అవకాశం ఉందన్నారు.

## ఉమ్మడిగా పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకుందాం

వాల్మీకిపురం, జనవరి 29ప్రభాతవార్తః



విశ్రాంత ఉద్యోగుల సమస్యలను మనమందరం కలిసికట్టుగా పరిష్కరించుకుందామని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షులు శంకరా అన్నారు. ఆదివారం స్థానిక సత్యసాయి మందిరంలో విశ్రాంత ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు. రాబోవు రోజుల్లో మన యూనిట్‌లో ఎవరికి ఏసమస్య వచ్చినా ఉమ్మడిగా పోరాటం చేసి సమస్యలను పరిష్కరించుకుందామని సూచించారు. అనంతరం ఈకేవైసీ , లైఫ్ సర్టిఫికేట్, ఆధార్, ఫోన్‌లింకు, హెర్ఫ్ ఆఫ్ లో ఆధార్ లింకు తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

వాల్మీకిపురం, జనవరి 29 ప్రభాతవార్తః

మంగళవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అరుణమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ తెలిపారు. ఈసమావేశానికి జడ్పీటీసీ, సర్పంచిలు, ఎంపీటీసీలు, కోఆప్షన్‌సభ్యులు పంచాయతీ కార్యదర్శులు అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన కోరారు.

## స్వచ్ఛంద సంస్థ సేవలను విస్తృతం చేద్దాం

వాల్మీకిపురం, జనవరి 29 ప్రభాతవార్తః



సమాజంలోని నిరుపేద ప్రజలను ఆదుకునేందుకే మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ అందిస్తున్న సేవలను మరింత విసతం చేద్దామని ఆసంస్థ జిల్లా అధ్యక్షులు కష్ణమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక భగవాన్ సత్యసాయి మందిరంలో మానవతా సంస్థ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఆదుకునేందుకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. మానవుడిగా మన జీవితానికి పరిపూర్ణత చేకూరాలంటే కుటుంబం స్వార్థం కాకుండా సమాజం కోసం సేవ చేయాల్సిన ధర్మం ఉందన్నారు. ఇప్పటికే ఫ్రీజర్‌బాక్సులు, వైకుంఠరథం, ఉందన్నారు. ఇప్పటికే ఫ్రీజర్‌బాక్సులు, వైకుంఠరథం రోడ్డు పక్కన బల్లలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పచ్చదనం కార్యక్రమం కింద మొక్కలు నాటే కార్యక్రమాలను చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కేశవరెడ్డి, రమణమూర్తి, శంకర, రామకష్ణారెడ్డి , ఆనందశెట్టి, సీవీ.రమణ, లక్ష్మన్న, లక్ష్మీనారాయణ, సారధి, మనీ సత్య తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మాన్ని కాపాడటం మన బాధ్యత

శ్రీపీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరిపూర్ణాంద సరస్వతి

మదనపల్లె క్రైం, జనవరి 29 ప్రభాతవార్త :




హిందూ ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పరిపూర్ణాంద సరస్వతి అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద సరస్వతి భక్తులకు హిందూ ధర్మాన్ని తెలియజేశారు. మన సంస్కృతిని భావితరాలకు అందించాలని కోరారు. మన హిందూ సమాజం ఈనాటి కాదన్నారు. వెయ్యి సంవత్సరాల నుంచి భారతదేశం వివిధ వర్గాలు దాడులను ఎదుర్కొన్ని నిలబడిన ఘనత హిందూ ధర్మానికి దక్కుతుందన్నారు. హిందూ ధర్మం పై దాడికి పాల్పడిన వారంతా కాలగర్భంలో కలిసిపోయారని గుర్తు చేశారు. భారతమాత ఎంతో గొప్పదని, అమ్మ గొప్పతనాన్ని ఉదాహరణలతో వివరించారు. దేవాలయాలు, దేవతలను నాస్తికులు విమర్శించడం శోచనీయమన్నారు. అటువంటి వారికి తగిన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కొందరు నాస్తికులు అయ్యప్పస్వామిని విమర్శించడంపై పరిపూర్ణానంద స్వామి ఖండించారు. మదనపల్లె ఎంతో చరిత్ర కలిగిన ప్రదేశమన్నారు. మదనపల్లి పరిసర ప్రాంతాల్లో ఎందరో మహనీయులు పుట్టినట్లు తెలిపారు. ప్రముఖ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి జన్మించిన మదనపల్లెనుమరచిపోలేమన్నారు. ఇలాంటి పట్టణంలో హిందు సమ్మేళనం నిర్వహించడం అభినందనీయమన్నారు. దేశరక్షణ కోసం ధర్మ రక్షణ కోసం యాత్ర చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీ.టీ కాలేజీ కరస్పాండెంట్ వై.ఎస్.మునిరత్నం, ప్రసాదరావు, ఏవీ సుబ్బారెడ్డి విజయలక్ష్మి, డాక్టర్ నవీన్. గురు శంకర్ శ్రీనివాసరావు, బండి ఆనంద్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు శ్రీ పరిపూర్ణానంద సరస్వతికి వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## రెండవరోజు ఖాళీయమర్దనం అవతారంలో భక్తులకు దర్శనభాగ్యం

రామసముద్రం, జనవరి 29, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయం నందు రథసప్తమి వేడుకల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం ఉదయం వేకువజామనే స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి అభిషేకాలు అర్చనలు నిర్వహించి ఖాళీయ మర్దనం అవతారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. తోమాల సేవ ఉంజల సేవ నిర్వహించా రు. అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామి వారిని ఊరేగించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. స్వామి వారిని చూడడం కోసం భక్తుల తండోపతండాలు గా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్, కులశేఖర్ బటర్,భక్తులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన

పీలేరు, జనవరి 29 ప్రభాతవార్తః



స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ ఉనన్నత పాఠశాల కోటపల్లె నందు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్షకు అనూహ్యస్పందన లభించింది. 102 మంది విద్యార్తులు హారైనారు. ఈపరీక్షను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకరయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీ జరిగే ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష వ్రాసే విద్యార్థులకు ఈమోడల్ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎన్‌ఎంఎంఎస్ మోడల్ పరీక్ష నిర్వహించిన స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజురెడ్డిని అభినందించారు. పై పరీక్షలో తలపుల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కార్తీక్ 180 మార్కులుకు 99 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. జడ్పీ ఉర్దూ పాఠశాల విద్యార్థి అబ్దుల్ అహ్మద్ 84 మార్కులు సాధించి రెండవ స్థానం సాధించగా అప్పయ్యరెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు రక్షిత, లోకిత 75 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మొదటి మూడు స్థానాలలో నిచిలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార యక్రమంలో ఉపాధ్యక్షులు నాగరాజరెడ్డి, నాయకులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శేషాద్రిరెడ్డి, అంజిరెడ్డి, రామచంద్రయ్య, హనుమాన్‌నాయక్, సుదర్శన, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## 50 మంది రోగులకు వైద్య పరీక్షలు

కేవి.పల్లె, జనవరి 29 ప్రభాతవార్తః



మండలంలోని తీతవగుంటపల్లె పంచాయతీ కుమ్మరపల్లెలో శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు సభ్యులు నిర్వ హిస్తున్న వద్ధాశ్రమంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 50మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బ్రహ్మారెడ్డి, వైద్యులు జిలానీ,తదితరులు పాల్గొన్నారు.

## పల్లకి ఉత్సవంలో పరవశించిన శ్రీనివాసుడు

తంబళ్లపల్లె, జనవరి 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన టీటీడీ శ్రీలక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారు శ్రీదేవి, భూదేవిలతో పల్లకి వాహనంలో పవశించిపోయారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించి అనంతరం స్వామి పల్లకి వాహనంలో మాఢవీధుల్లో ఊరేగారు. ఈ కార్యక్రమాలు డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, సూపరింటెండెంట్ ముని చెంగల్ రాయులు ఆధ్వర్యంలో టీటీడీ ప్రధాన అర్చకులు విశ్వనాథ్ భట్టార్ ఆధ్వర్యంలో జరిగిన పల్లకి ఉత్సవ సేవలో మంగళ వాయిద్యాలు, కోలాటాలు, భజనలు, కీర్తనలు, స్తోరతాలు, సాంస్కృతిక కార్యక్రమాలను సభికులను ఆకట్టుకున్నాయి. అనంతరం సాయంత్రం స్వామి వారు సతీసమేతంగా అశ్వ వాహనంపై కోసువారిపల్లె పురవీధుల్లో వేలాది మంది భక్తులకు దర్శనమిస్తూ ఊరేగింపు నిర్వహించారు.

## ప్రొపెల్‌డోన్‌టేక్ కంపెనీతో మిట్స్ ఎంఓయు

కురబలకోట, జనవరి 29 ప్రభాతవార్త :




మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విజయవాడలోని ప్రొపెల్‌డోన్‌టేక్ కంపెనీతో అనుబంధ ఒప్పందం(ఎంఓయు)కుదర్చుకొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆ కంపెనీ సిఈఓ గోపిరాజ కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్‌లు ఎంఓయు పత్రాలపై సంతకాలు చేశారు. మనం తరచూ వివాహవేడుకల్లో ఫోటోగ్రఫి కోసం డోన్‌లను ఉపయోగించడాన్ని చూస్తున్నామని తెలిపారు. వీటిని ఆర్మీ, రవాణా, భద్రత, లాజిస్టిక్, సాఫ్ట్‌వేర్ మొదలైన రంగాల్లోనే అనేక పరిశ్రమల్లో వృత్తిపరమైన కార్యకలాపాలకు నిర్వహించడానికి ఈ టెక్నాలజీలను వాడుతున్నారని ఆయన తెలిపారు. ఇందులో ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా లభిస్తాయని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయ రంగంలో మందుల పిచకారి చేయవచ్చునని రైతులు తమ పొలాలకు పురుగుల మందులను పిచకారి చేసేందుకు ఖర్చు తక్కువ అవడమే కాకుండా కూలీల, శ్రమ తక్కువ అవుతుందన్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో కళాశాల చీఫ్‌సైంటిఫిక్ అఫీసర్, మెకానికల్ విభాగాది డాక్టర్ ముప్తా లక్ష్మన్‌రావు, తులసీరామ్ నాయుడు, అసోసియేట్ డీన్ ట్రిబుల్‌ఐటి డాక్టర్ సిఎం రాయులు పాల్గొన్నారు.

## అచ్చెన్నాయుడుపై అక్రమ కేసు

- వాస్తవం మాట్లాడినందుకు ప్రభుత్వ దుశ్చర్య
- టీడీపీ నేతలు హరిప్రసాద్, పీరయ్య

కడప వైద్యవిభాగం, జనవరి 29, ప్రభాతవార్త:



ప్రభుత్వ వైఫల్యాలు చేస్తున్నా అరచకాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో పోలీసులు విధులు నిర్వహించకుండా చోద్యం చూస్తున్నారని వారి తీరును వెల్లడించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై అక్రమ కేసులు బనాయిం చడం దుర్మార్గమని టీడీపీ నేతలు హరిప్రసాద్, పీరయ్యలు మండిపడ్డారు. ఆదివారం హరి టవర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు జనం పోటెత్తితే తోపులాట, తొక్కిసలాట జరగకుండా నియంత్రించాల్సిన పోలీసులు ఉత్సవ విగ్రహాల్లా దూరంగా నిలుచు కోవడం సిగ్గుచేటన్నారు. ఈ విషయాన్ని అచ్చెన్నాయుడు తన ప్రసంగంలో పేర్కొన్నారని వాస్తవం చెప్పారని ఆయనపై అక్కసుతో ప్రభుత్వ ప్రోత్సాహంతో అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు టీడీపీ నేతలే కాక సాధారణ కార్యకర్తలు కూడా భయపడరని వాస్తవం వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. లోకేష్ పాదయాత్రలో వైసీపీ భూస్థాపితం కావడం తథ్యమన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధ్యం

బ్రహ్మంగారి మఠం, జనవరి 29 ప్రభాతవార్త :



ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ మండల కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రేకలకుంట పంచాయతీ డి.అగ్రహారం నందు పచ్చి మిరప పైరు వేసిన రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించడం ద్వారా భూసారం పెంపొంది లాభాలను, వాటి ద్వారా చీడపీడలను అరికడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామంలోని గంగిరెడ్డి అనే రైతు పొలం దగ్గర భూసారం పెంపొదించుటకు జీవామృతం, చీడ పీడల గ్రుడ్ల నివారణ కొరకు నిమ్మాస్త్రం, పంట పెరుగుదలకు చేప బెల్లం ద్రావణం, కోడి గుడ్డు, నిమ్మరసం ద్రావణం తయారుచేసి రైతులకు చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల సలహాదారులు ఐసిఆర్‌పి దేవి రాణి, సుమతి, లీడ్ ఫార్మర్స్ భాగ్యలక్ష్మీ, గంగిరెడ్డి, లక్ష్మీ, సుబ్బమ్మ మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా ఆర్‌ఎంపిల అవగాహన సదస్సు


రాయచోటి అర్బన్.జనవరి29 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా గ్రామీణ ఆర్‌ఎంపిలకు ఆదివారం రాయచోటి పట్టణం ఎన్జీవో హోం నందు జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం ద్వారా తిరుపతికి మెడిగో మల్టి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ వారి సౌజన్యంతో ప్రముఖ డా.మేడిపల్లి సంజిత్ వైద్యులచే ఊపిరితిత్తులు హార్ట్ ఎటాక్, గుండె నొప్పి గుండెకు సంబందించినటువంటి జబ్బులపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఊపిరితిత్తులకు ఇన్‌ఫెక్షన్ వస్తే ఎలాంటి సలహాలు తీసుకోవాలి, హార్ట్ స్ట్రోక్ ఎలా వస్తుంది, గుండెనొప్పి సోకే ముందు వాటి లక్షణాల గురించి వైద్యులకు తెలియజేశారు. ప్రథమ చికిత్స చేసే ప్రతి వైద్యుడు ఇలాంటి జబ్బులపై అవగాహన ఉండాలన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని, మండల కార్యవర్గాన్ని ఎన్నుకుని వారిని సత్కరించడం జరిగింది. ఈ కార యక్రమం లో జిల్లా గౌరవద్యక్షులు కేవి ఎస్ నాయుడు, జిల్లా గౌరవఅద్యక్షులు మహల్ రవీంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి టివిఎస్ రాజు, జిల్లా ట్రెజరర్ దొరబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వీరశంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేంద్ర, జాయింట్ సెక్రటరీ నాగరాజు, మధుకర్‌రెడ్డి, అన్ని మండలాల నుంచి గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి టౌన్.జనవరి29 ప్రభాతవార్త



అప్పలనేని వారి వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రాయచోటి టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి రాయచోటి పట్టణంలోని రాజదాని కళ్యాణమండపం నందు ఆదివారం ప్రముఖ వ్యాపా రవేత్త అప్పలనేని నాగరాజు నాయుడు కుమారుడు దేవేంద్ర, ధరణీల వివాహ రిసెప్షలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రమేష్‌కుమార్‌రెడ్డి అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వివాహ రిసెప్షన్‌లో మాజీ జెడ్పిటిసి మల్లునరసారెడ్డి, నారాయణరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య నాయుడు, నూరెకరాల రంగారెడ్డి, మాదవయ్య నాయుడు, నిస్సార్, సలీం, దుగ్గనపల్లి బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే తమ ఆసుపత్రి లక్ష్యం

-డా.సి.రవిశేఖర్‌రెడ్డి

రాయచోటి అర్బన్.జనవరి29 ప్రభాతవార్త



పేద ప్రజలకు సేవ చేయడమే తమ ఆసుపత్రి లక్ష్యమని న్యూరో అండ్ ఎమర్జెన్సీ హాస్పిటల్ డా.సి.రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాయచోటి పట్టణం నేతాజి సర్కిల్ గవర్నమెంట్ హై స్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతికి చెందిన వీరు రాయచోటి పట్టణంలో పేద ప్రజలకు ఉచితంగా వైద్యమందించాలని లక్ష్యంతో లయన్స్‌క్లబ్ వారి పిలుపుమేరకు రావడం జరిగిందన్నారు. తమ ఆసుప త్రి సిబ్బంది డాక్టర్లు రావడం శిభిరంలో బిపి, సుగర్, పరీక్షలు నిర్వహించి స్పెషలిస్ట్‌ల ద్వారా పరిక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు.200 మందికి పలు రకాలు పరీక్షలు నిర్వంహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరగిందన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కన్వినర్ కె.శ్రీనివాసరాజు, లయన్స్‌క్లబ్ సభ్యులు వినోద్‌కుమార్‌నాయక్, ఫకృద్దీన్, నూర్జహాన్, ఆసీఫ్, సుబ్రమణ్యం, రోహిణి, రాశి, రవి, న్యూరోకేర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హార్సలీ హిల్స్‌లో సందడే సందడి

బి. కొత్తకోట జనవరి 29, ప్రభాతవార్త



ప్రముఖపర్యాటకకేంద్రమైన హార్సిలీ హిల్స్‌లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సాధారణంగా వారాంతపు రోజులలో పర్యాటకుల సందడి అధికం గానే ఉంటుంది. కొండపై అటవీశాఖ పరిధిలోని చిర్లన్స్ పార్కు, ముసళ్ళ పార్కు,లలో పర్యాటకులు కళయధీరుగుతూ వీక్షించారు.టూరిజం సముదాయంలోని అడ్వెంచర్ పార్కు స్విమ్మింగ్ పూల్, గవర్నర్ బంగ్లా, ప్రాంతా లను సందర్శించారు. గాలి బండ పై నుంచి కనిపించే ప్రకృతి అందాలు కొండలు, లోయలు పర్యాటకులకు కనువిందు చేశాయి. ఘాట్ ఇరువైపులా అడవి పూలు అందాలు పక్షుల కిలకిల రావాలు పర్యాటకులను ఆకట్టుకున్నాయి.

# వృక్ష రక్షణ వ్యవస్థాపకులు తులసిరెడ్డి మానవతా సంస్థకు రూ.2లక్షలు విరాళం

-డిప్యూటి కలెక్టర్ కె.మనోజ్‌కుమార్‌రెడ్డికి సన్మానంతో పాటు ప్రతిభా పురస్కారం అందజేత

-అందరి మన్నలతోనే మానవతా స్వచ్ఛంద సంస్థ సేవలు

-మానవత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి

రాయచోటి.జనవరి29 ప్రభాతవార్త



వెనుకబడిన ప్రాంతం నుంచి డిప్యూటి కలెక్టర్‌గా కె.మనోజ్‌కుమార్‌రెడ్డి ఎంపిక కావడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. మానవతా వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, వృక్షో రక్షణ సమితి వ్యవస్థాపకులు తులసిరెడ్డి అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం కొత్తపేటలోని ప్రతిభా జూనియర్ కళాశాలలో మానవతా అద్యక్షులు కనపర్తి శివశంకర్‌రెడ్డి, సెక్రటరీ రామానాయుడు, మానవతా చైర్మన్ శివగంగిరెడ్డి ఆద్వర్యంలో నెలవారి సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మానవతా వ్యవస్థాపకులు రామచంద్రరెడ్డితో పాటు తులసిరెడ్డిలు హాజరయ్యారు. వారితో పాటు డిపూ ్యటి కలెక్టర్‌గా ఎంపికయిన మనోజ్‌కుమార్‌రెడ్డికి వారి తల్లిదండ్రులు మానవతా కేంద్ర కమిటి సభ్యులు సహదేవరెడ్డి వారి సతీమణి కళావతిలు కూడా హాజరయ్యారు. వీరికి రాయచోటి మానవతా శాఖ తరపున శాలువతో సన్మానించి 25వేల రూపాయల నగదు పురస్కారంతో మానవత మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అందరి మన్నలతో పలు రకాల సేవా కార్యక్రమాలు అందజేస్తామన్నారు. ఒక నెలలో ప్రతిభా వంతులకు మరొక నెలలో అన్నదాతలకు సన్మానంతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేసి వారిక చేదోడు వాదోడుగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా జిల్లా సె క్రటరీ వెంకట్రామిరెడ్డి, మానవతా డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి, మానవతా కుటుంబ సభ్యులు శ్రీధర్‌రెడ్డి, చిన్న, నరసింహరెడ్డి, నాగిరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, గంగాధర్, రవి, మహబూబ్‌బాషా, షకీల్ పాల్గొన్నారు.

# మద్యపాన పరిశీలన

పుల్లంపేట, జనవరి 29 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం మద్యపాన పరిశీలన యంత్రంతో పుల్లంపేట ఎస్ఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పలు వురికి తనిఖీలు నిర్వ హించారు. ఈ తనిఖీ ఎస్‌పి ఆదేశాల మేరకు స్పె షల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టి నట్లు ఎస్ఐ సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ తనిఖీలో పలు వాహనాల డ్రైవర్లను, ద్విచక్ర వాహనాలను పరిశీలించడం జరిగింది. ఈ తనిఖీ కార్యక్రమంలో హెడ్‌కా నిస్టేబుల్ రాజు, సిబ్బంది ఉన్నారు.

# అన్ని దానాల్లో అన్నదానం మిన్న

రామాపురం.జనవరి29 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆద్వర్యంలో చోళరాజు మనస్వి, చోళరాజు దినేష్ రాజుల పుట్టిన రోజు సందర్భంగా వారి తల్లిదండ్రుల చోళరాజు కవిత చోళ రాజు రామో ్మహన్ రాజుల ఆర్థిక సౌజన్యంతో స్థానిక బండపల్లి ప్రేమాలం వృద్ధాశ్రమం నందు అన్నదానం నిర్వహించనున్నట్లు అధ్యక్షులు లయన్ షేక్ మహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలుకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ద్వారా నిర్వహిస్తున్నామని పేద ప్రజలుకు సహాయం చేసే అవకాశం కలగడం భగవంతుడు మానవులకు ఇచ్చి గొప్పవరమన్నారు. అనంతరం దాతలు మాట్లాడుతూ రాబోయే రోజులలో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్‌నాగిరెడ్డి, గంగిరెడ్డి, సుభాష్ చంద్రబోష్, ప్రేమాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో ఆటో ఢీకొని వ్యక్తి మృతి

సంబేపల్లి.జనవరి29 ప్రభాతవార్త



మండల పరిధిలోని శెట్టిపల్లి రోడ్డు మూడువంకల మిట్ట వద్ద ఆటో మరొక ఆటోను ఢీకొన్న ప్రమాదంలో గోపగాని సుబ్బరాయుడు (50) ఆదివారం మృతి చెందినట్లు పోలీస్‌లు తెలిపారు. వారి వివరాల మేరకు శెట్టిపల్లి గ్రామం బుర్రావారిపల్లికి చెందిన గోపగాని సుబ్బరాయుడు మూడు చక్రాల ఆటోలో సెంట్రింగ్ కొయ్యలు శెట్టిపల్లికి తరలిస్తుండగా శెట్టిపల్లి వైపు నుంచి ఎదురుగా వస్తున్న పికప్ ఆటో వాహనం మూడువంకల దగ్గరకు రాగానే రెండు ఆటోలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మృతుని తొడ ఎముక విరగడంతో రక్తస్రావం అయింది. చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్‌లు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె కలరు. కుమార్తెకు వివాహం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

# జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

వాల్మీకిపురం, జనవరి 29 ప్రభాతవార్తః



ఇంటిపైకప్పుకు ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని తిరుపతి రోడ్డు మార్గంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు చింతపర్తి పంచాయతీ తూర్పుపల్లెకుచెందిన రెడ్డెప్పకుమారుడు రమేష్(42) వాల్మీకిపురంలోని తిరుపతిరోడ్డు మార్గంలో నివసిస్తున్నారు. ఇతనికి భార్య శారద, ముగ్గురు సంతానం ఉన్నారు. జీవితంపై విరక్తి చెందిన రమేష్ ఆదివారం తెల్లవారుజామున ఇంటిలోని పడకగది పైకప్పుకు ఉరివేసుకున్నాడు, ఉదయం ఎంతసేపటికి గది తలుపులు తెరవకపోవడంతో కుటుంబ సభ్యులు పడకగది తలుపులను పగలగొట్టడంతో రమేష్ శవమై కనిపించాడు. మతుడు ఆత్మహ్యతకు సంబంధించిన వివరాలు పోలీసులు దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్సై బిందుమాధవి, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తోంది. శవపరీక్ష నిమిత్తం మతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# గంగమ్మ తల్లికి ఘనంగా పూజలు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 29, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా భక్తులు పూజలు నిర్వహించారు. గంగమ్మ జాతర సమీపించడంతో భక్తుల సంఖ్య పెరిగింది. అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. ఆలయ అర్చకులు ఆదిమూల శేఖర్ చంద్ర, వేమయ్యలు వచ్చిన భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఛైర్మన్ నరసింహారెడ్డి, ఈవో రవీంద్రరాజు భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్వం సిద్ధం చేశారు.కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మధుసూదన్‌రెడ్డి, మార్కండేయ, నాగేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొలతల శ్రీమల్లేశ్వరస్వామి ధ్వజస్తంభ పున: ప్రతిష్ట మహోత్సవం

పెండ్లిమర్రి, జనవరి 29, ప్రభాతవార్త:



శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల క్షేత్రం నందు ధ్వజస్తంభ పున: ప్రతిష్ట మహోత్సవం మంగళవారం సాయంత్రం హోమ పూజాది కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఫిబ్రవరి 1వ తేదీ బుధవారం మాఘ శుద్ద ఏకాదశి మృగశిర నక్షత్రం, వృశ్చిక లగ్న మందు తెల్లవారు జామున 3 గంటల నుంచి 4 గంటల మధ్యలో యంత్ర స్థాపన, ధ్వజస్తంభ ప్రతిష్ట పురోహితం శ్రీ విజయ బట్టార్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులతో వేద మంత్రాలతో జరుగుతుందని ఆలయ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కార్యనిర్వహణాధికారి మహేశ్వర్‌రెడ్డిలు తెలిపారు. భక్తాలు ఈ భగవత్ కార్యక్రమంలో పాల్గొని తరించాలని కోరారు.

# కొత్తమాదవరంలో నాకాబందీ

ఒంటిమిట్ట జనవరి 29 ప్రభాతవార్త:

మండలంలోని కొత్తమాధవరంలోపోలీసులు నాకాబందీ నిర్వహించారు. జిల్లా పోలీసు ఆదికారి అన్బురాజన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు యస్ఐ మదుసూదన్‌రావు తెలిపారు.కొత్తమాదరం గ్రామంలోని ఆవుట్ కట్స్‌నందు నిర్వహించారు. చట్ట వ్యతిరేక ఆసాంఘిక కార్యక్రమాలు ఏమన్నా వున్నాయా ఆని ఆరాతీశారు. సమాచారం ఉంటే పోలీసు వారికి తెలియజేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దవటం యస్ఐ తులసినాగప్రసాద్, యస్‌బి కానిస్టేబుల్ సుబ్బారెడ్డి సిబ్బంది రాజా తదితరులు పాల్గోన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం

సిఐ విశ్వనాధ్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 29 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోనున్నట్లు సిఐ ఎస్.విశ్వనాధ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైల్వేకోడూరు మండలంలోని చిట్వేలి, ఓబులవారిపల్లె, కోడూరు మండలాల్లో అక్రమంగా అసాంఘిక కార్యక్రమాలు పేకాట, జూదం, ఎర్రచందనం, వ్యభిచారం తదితర వాటిపై ఎవరైనా ఆసక్తి చూపితే జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పూర్తిస్థాయిలో అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపేందుకు కఠినమైన చర్యలు తీసుకోంటున్నామని హెచ్చరించారు. యువత పూర్తిస్థాయిలో అటువంటివాటికి వాటికి దూరంగా ఉండాలని రైల్వేకోడూరు సిఐ విశ్వనాధ్‌రెడ్డి అన్నారు. నిత్యం అటువంటి కార్యక్రమాలపై 3 మండలాల్లో నిఘా ఉంచామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ-1 మోహన్‌కుమార్‌గౌడ్, ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రక్తదాతకు హీరో డా.రాజశేఖర్, జీవిత చేతులు మీదుగా సన్మానం


టి.సుండుపల్లి.జనవరి29 ప్రభాతవార్త



మండల వాసి డా.సయ్యద్ అహ్మద్‌కు హైదరాబాద్ రవీ ంద్రభారతి నందు నటభూషణ శోభన్ బాబు 87వ జన్మదిన సందర్భంగా శోభన్‌బాబు సేవా సమితి ఆద్వర్యంలో ఘన సన్మానం తెలుగు సినీ హీరో డా.రాజశేఖర్, జీవిత చేతులు మీదుగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ఇలాంటి సత్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని పేర్కొన్నారు. రక్తదానం విషయంలో తను ప్రతి ఇంట ఓ రక్తదాతను తయారు చేయడం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నానని, ఏ ఒక్కరు రక్తం దొరక్క చనిపోకూడదని తెలిపారు. తను ఇప్పటి వరకు 40 సార్లు రక్తదానం చేశానని రక్తదానం చేయడం వలన మన ఆరోగ్యం కూడా బాగుంటుందని ప్రతి ఒక ్క యువత అపోహలు వీడి రక్తదానం కోసం ముందుకు రావాలని తెలిపారు.

# వెలిగల్లు ప్రాజెక్ట్ నిర్మాణంతో రాయచోటి నియోజకవర్గం సస్యశ్యామలం

గాలివీడు.జనవరి29 ప్రభాతవార్త



వెలిగల్లు ప్రాజెక్ట్ నిర్మాణంతో బీడు భూములను సస్యశ్యామలం చేసిన అపరభగీరదుడు వైఎస్సార్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కసిరెడ్డి శివారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గాలివీడు మండలం వెలిగల్లు జలాశయం వద్ద వైఎస్సార్ రైతు శిబిక్ష యాత్రను ప్రారంభించిన రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు కసిరెడ్డి శివారెడ్డికి సంఘీభావంగా వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుబూషణ్‌రెడ్డి, మండల మైనార్టీ నాయకులు ఎస్.ఖాదర్‌మొహిద్దీన్, పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడుతూ వెలిగల్లు జలాశయం నిర్మాణంతో గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండాలల్లో దాదాపు 24 వేల ఎకరాలు సాగు భూములను సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. రాయచోటి, గాలివీడు వంటి నగరాలకు ప్రజల దాహార్తిని తీరుస్తున్న అపరభగీరదుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉమాపతిరెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసులు, మైనార్టీ యువనాయకులు నిజాముద్దీన్, మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరు పంచాయతిలో అభివృద్ధికి నాంది

పందుల పట్టివేత... మురికిగుంటల ప్రాంతాలపై ప్రాధాన్యత

ఉపసర్పంచ్ తోట శివసాయి

రైల్వేకోడూరు రూరల్, జనవరి 29 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో పందులను పట్టివేసి చిన్నారుల జీవితాలకు చక్కటి ఆరోగ్యాన్ని కాపాడేందుకు పందులను ఏరి వేసేందుకు జిల్లా అధికారుల నుండి చక్కటి ఆదేశం రావడంతో ముఖ్యంగా గ్రామ పంచాయతిలో అనారోగ్య బాధితులు లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలపై ఎంతోమంది ఆసక్తి చూపుతున్నారని, ప్రధాన వీధుల్లో మురికిగుంటలు ఉంటే వాటిని పూర్తిస్థాయిలో ముఖ్యమంత్రి ఆదేశాలకు, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డిల సహకారంతో పూర్తిస్థాయిలో వీధి రోడ్లను అద్భుతంగా తయారు చేశామని ఉపసర్పంచ్ తోట శివసాయి అన్నారు. మండలంలోని రైల్వేకోడూరు పంచాయతిని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం చేపట్ని సంక్షేమ పథకాలను ఇంటింటికి చేరవేయడంలో సఫలీకృతం అవుతున్నామని తోట శివసాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతికి చెందిన ముఖ్యులు ఇఓ రామసుబ్బారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, రైల్వేకోడూరు గ్రామ పంచాయతి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నులకు సాయం చేయడమే మానవతా సంస్థ ధ్యేయం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 29, ప్రభాతవార్త:



ఆపన్నులకు సాయం చేయడమే మానవతా సంస్థ ధ్యేయమని సంస్థ జిల్లా ఛైర్మన్ ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నలంద పాఠశాలలో నెలవారి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఏపీ ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షులుగా మూడో సారి ఎన్నికైన ప్రసాద్ యాదవ్‌కు మరియు 74వ గణతంత్ర వేడుకలలో ప్రశంసా పత్రం అందుకున్న లక్కిరెడ్డిపల్లె హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ప్రసాద్ యాదవ్ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో మానవతా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుంచి లక్కిరెడ్డిపల్లె మండలంలో మానవతా సంస్థ ఏర్పాటు చేసి మండల వ్యాప్తంగా అనేక మందిని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం జరిగిందన్నారు. అంతే కాకుండా రామాపురం లక్కిరెడ్డిపల్లె, చక్రాయపేట, నూలివీడు మండలాల్లో అనేక కుటుంబాలకు సేవలు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మానవతా ఛైర్మన్ బాలసుబ్రమణ్యం, శివశంకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు రామాంజనేయులు, గంగమ్మ ఆలయ ఛైర్మన్ సామల నరసింహారెడ్డి, తిరుపతి రవీంద్ర, హెచ్.శ్రీనివాసులు, కడియాల ప్రసాద్, బాలాజీరెడ్డి, గోపాల్, మానవతా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పొలాలకు వెళ్లేదారిలో కుంగిన కల్వర్టు

పునరుద్ధరించాలని రైతుల వినతి

రాజంపేట అర్బన్, జనవరి 29 ప్రభాతవార్త



రాజంపేట మండలం ఊటుకూరు పొలాల్లో రైతుల భూముల మధ్య రహదారిలో ఉన్న కల్వర్టు కుంగిపోయింది. ప్రధాన రహదారి నుంచి అయ్యప్ప ఆలయం దాటిన తర్వాత మలుపులో ఉన్న దారినుంచి పోలా గార్డెన్స్ మీదుగా రామ్‌నగర్‌వరకు పాతరోడ్డు ఉంది. సుమారు 50 ఏళ్ల క్రితం ఈ రోడ్డును ఏర్పాటు చేశారు. మెటల్‌రోడ్డు కూడ వేసి ఉన్నారు. ఈ మధ్యలో ఓ కల్వర్టును కూడ ఏర్పాటు చేసి ఉన్నారు. అయితే ఈ కల్వర్టు చాలాకాలం కావడంతో 2 చోట్ల దెబ్బతింది. కుంగిపోయి కూడ ఉంది. ఈ బ్రిడ్జితో పాటు ఈ రహదారిని బాగుచేసేందుకు నిధులు మంజూరు చేయాలని 2019లో రాష్ట్ర పంచాయతిశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రస్తుత మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి మంత్రి పెద్దిరెడ్డికి నివేదిక కూడ అందజేశారు. ఈ మేరకు మంత్రి ఈ రహదారిని అభివృద్ధి చేసే విషయమై నివేదిక పంపాలని అప్పటి కలెక్టర్‌ను ఆదేశించారు. ఇంతలో కరోనా రావడంతో ఆ నివేదిక మరుగునపడింది. ఇకనైనా అధికారులు స్పందించి దెబ్బతిన్న కల్వర్టును బాగు చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి

రామాపురం.జనవరి29 ప్రభాతవార్త



మండలంలోని కసిరెడ్డిగారిపల్లి గ్రామంలో పేద ప్రజల కోసం నేడు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వైద్య శిభిరంలో గ్రామ ప్రజలు పెద్ద ఎ త్తున పాల్గొన్నారు. హోలిస్టిక్ హాస్పిటల్ డా.యండి నవీద్ అహమ్మద్, డా.శ్యామిలీ రెడ్డి, డా.నవీన్ గ్రామ ప్రజల కోసం ఉచిత వైద్య ఏర్పాటుకు కృషి చేసిన మావిల్ల శివను మోహన్‌రెడ్డి అభినందించారు. డాక్టర్స్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిభిరానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారని కార్యక్రమానికి మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ విశ్వనాధరెడ్డి, మాసన వెంకటరమణ, రామ్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి రవిశంకర్‌రెడ్డి, ఎంపిటిసి రేఖం నారాయణ, సర ్పంచ్ రఘు, ఉపసర ్పంచ్ మామిళ్ల శివ, బొంకు సుబ్బయ్య, తిమ్మారెడ్డి తదితతరులు పాల్గొన్నారు.

# ఆటల ద్వారా ఆరోగ్యం : సుగవాసి ప్రసాద్‌బాబు

రాయచోటి.జనవరి29 ప్రభాతవార్త



యువతకు ఆటల ద్వారా ఆరోగ్యం మానసిక ఉల్లాసం వస్తుందని టీటీడి పాలకమండలి మాజీ సభ్యుడు ప్రసాద్‌బాబు అన్నారు. రాయచోటి పట్టణం అబ్బవరం గ్రామ సమీపంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజయం సాధించిన క్రీడాకారులకు ఆదివారం ప్రసాద్‌బాబు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగుడు మహ్మద్‌ను ఆదరించి అన్ని విధాలా ఆదుకుంటాం

– ముక్కా ఫౌండేషన్ సృష్టికర్త సాయివికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, జనవరి 29, ప్రభాతవార్త:



వికలాంగులను ఆదరించి అన్ని విధాలా వారికి అండదండలు అందించడంతో పాటు వారికి ఆత్మస్థైర్యాన్ని నింపి ఆర్థిక సాయం చేస్తామని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త, వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల ఆయన అతిథి గృహంలో సాయివికాస్‌రెడ్డితో కలిసి నూతనపల్లె గ్రామానికి చెందిన వికలాంగుడు మహ్మద్ రఫీ ఆయన బాధను చెప్పుకొని విన్నవించారు. అన్ని విధాలా ఎన్ని ఒడుదుడుకులున్నా ఆత్మస్థైర్యంతో పొలంలోనే జీవనం సాగిస్తున్నానన్నారు. తన ట్రస్ట్ ద్వారా 3 చక్రాల స్కూటీని ఏర్పాటు చేయడానికి ఆయన పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అందడంలోనూ, పలు సమస్యల్లోనూ అవసరాల్లోనూ అండగా, తోడఉగా ఉంటానని భరోసా ఇచ్చారన్నారు. అధైర్యపడకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లినప్పుడే విజయం మీ వెంట ఉంటుందని ఆయన చెప్పిన మాటలు నాకెంతో ఆత్మస్థైర్యాన్ని ఇచ్చాయని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా మా గ్రామంలో ఎన్నో అవమానాలు, హేళనలతోనూ జీవితం సాగించానన్నారు. మానసిక వికాసం చెంది పలువురు విద్యా వేత్తలు నాకు బుద్ధి మాటలు చెప్పి నన్ను ముందుకు నడిపించారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని విధాలా నన్ను ఆదుకుంటానని చెప్పిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వికలాంగుడు తెలిపారు. శక్తిమేరకు పొలం పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాన్నారు. టౌన్‌కు వెళ్లాలంటే బస్సులు, ఆటోల్లో కూర్చోలేక నేను వెళ్లలేకపోతున్నాన్నారు. అందువల్ల తమపై దయ ఉంచి 3 చక్రాల స్కూటీని అందించి సాయపడాలని కోరుతున్నానన్నారు.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి


బద్వేలు అర్బన్, జనవరి 29 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో నివాసం ఉండే వైసీపీ నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ ఊరిబిండి నరసింహా రెడ్డి గత రెండు నెలల క్రితం కాలుకు గాయమై ఆపరేషన్ చేయించుకున్న వారిని ఆదివారం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుంతపల్లెలోని వైఎస్సార్ పార్టీ నాయకులు ఐ.ఎస్.ఆర్.నాయుడు కాలుకు గాయమై ఆపరేషన్ చేయించుకున్న వారిని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి పరామర్శించారు. అనంతరం వైసీపీ నాయకులు పంగా చెన్నకృష్ణారెడ్డి కుమారునికి ఇటీవల కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స జరగడం వలన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే చెన్నంపల్లెలోని రిటైర్డ్ డిఎస్పీ వెంకటయ్య కుమారుడు బెంగుళూరులోని ఎస్పీ అశోక్ కుమారుడు పుట్టెంట్రుకలు కార్యక్రమంలో పాల్గొని పలువురు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ ఈగ యద్దారెడ్డి, ఇరిగేషన్ శాఖ ఏఈ అశోక్ రెడ్డి, ఊరిబిండి మనోహర్ రెడ్డి, రాగిమాను ప్రతాప్ కుమార్, సింగసాని బుజ్జి, బంగారు శీనయ్య, వాకమళ్ళ నారాయణరెడ్డి, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, పుత్తా శ్రీరాములు, మునగా చలమయ్య, పద్మనాభం, చెన్నకేశవ స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డి, లక్ష్మీనరసయ్యతో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా కళా రంగంలో జిల్లా అధికారులకు సత్కారం


బద్వేలు అర్బన్, జనవరి 29 ప్రభాతవార్త :



పట్టణంలోని మైదుకూరు రోడ్ అంబవరం ఫంక్షన్ హాల్‌లో ఆల్ ఇండియా కళా రంగం అధ్యక్షులు బద్వేలు రవితేజా, ఉపాధ్యక్షులు బసిరెడ్డి పోలిరెడ్డి, కోశాధికారి గురివిరెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 26వ తారీఖున జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా మూడవ సారి జిల్లా ఉత్తమ అధికారులుగా అవార్డులు అందుకున్న జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥ హెచ్.వెంకట సుబ్బయ్యలను సాదరంగా ఆహ్వానించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా॥ హెచ్.వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ స్వచ్ఛందంగా కళాకారులు ఆల్ ఇండియా కళా రంగం వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం అన్నారు. తాము జిల్లా స్థాయిలో విధి నిర్వహణలో తమ సేవలను గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మూడవ సారి ఉత్తమ అధికారులుగా అవార్డు అందుకోవడం జరిగిందని,ఈ అవార్డులు రావడం తమపై మరింత బాధ్యత పెంచిందన్నారు.విధి నిర్వహణ పట్ల తాము ఎల్లపుడు బాధ్యతగా నిర్వర్తిస్తామని వారు పేర్కొన్నారు. సమాజ పురోగతికి నాణ్యమైన జీవన ప్రమాణాలకు సంగీతం, సాహిత్యం కళలు ఎంతో అవసరమని, వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భావితరాల పౌరులకు ఈ కళలను పరిచయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆల్ ఇండియా కళా రంగం వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, ఆల్ ఇండియా కళా రంగం ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సూర్యశేఖర్ రాజు, సెక్రటరి కత్తెరపల్లె చెంచిరెడ్డి, నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, శశిధర్ రెడ్డి, నాగేండ్ల సుబ్బారెడ్డి, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు పి.వి.రమణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ కేడెట్స్ పరీక్షలు

పీలేరు, జనవరి 29 ప్రభాతవార్తః



స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ కేడెట్స్‌కు"ఏ" సర్టిఫికేట్ పరీక్ష నిర్వహించడమైనది. ఈకేడెట్స్ పరీక్షకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత బస్టాండులోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 140 మంది విద్యార్థులు హాజరైయ్యారు. ఈపరీక్షలో థియరీ పరీక్ష మరియు డ్రిల్ పరీక్ష జరిగాయి. ఫలితాలు త్వరలో ప్రకటిస్తామని ప్రభుత్వ పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ మురళి, రెడ్డెప్పరెడ్డి, జయ పాల్‌రెడ్డి, తిరుపతి 9వ ఆంధ్ర బెటాలియన్‌కు చెందిన హవల్దార్ బాలకష్ణ, విజయ్ బహుదూర్‌లు పాల్గొన్నారు.

# కోడిపందాలు ఆడుతున్న ఇద్దరు అరెస్టు

మదనపల్లెక్రైం, జనవరి 29 ప్రభాతవార్త :

మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీ సమీపంలో గల నల్లగుట్టవద్ద కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిఐ మురళీక్రిష్ణ ఆదేశానుసారం ఏఎస్ఐ వెంకటరమణ తన సిబ్బందితో దాడులు చేసి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.వీరివద్ద నుంచి రెండుకోళ్లు రూ.1050లు నగదు స్వాధీనం చేసుకొన్నారు.